ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 9
సంచిక : 19
పేజీలు : 3

శనివారం, ఆగస్టు16, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## తెలంగాణ ఉద్యమనేత జడల మృతి

### నివాళ్లు ఆర్పించిన నేతలు



**టీ మీడియా,ఆగస్టు15, సింగరేణి (కారేపల్లి) :**
తెలంగాణ మలి దశ ఉద్యమ నేత జడల వెంకటేశ్వర్లు (62) గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. మలి దశ ఉద్యమంలో అనేక ఉద్యమాలలో కేసీఆర్‌తో కలిసి జడల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కారేపల్లి ప్రాంతంలో టీఆర్ఎస్‌ను బలోపేతం చేయటంతో జడల పాత్ర ఎనలేనిది. ఆయనకు భార్య జడల వసంత, కుమారుడు కళ్యాణ్, కుమార్తె ఉన్నారు. జడల మృతదేహాన్ని శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, డీసీసీబీ మాజీ చైర్మన్ కురాకుల నాగభూషణం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరావు , మండల కార్యదర్శి కె నరేందర్, ఎమ్మెల్ పార్టీ వై ప్రకాష్ తదితరులు సందర్శించి నివాళ్లు ఆర్పించారు.

# సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం

**- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క -16 , 153 మందికు ఇందిరమ్మ ఇండ్లు**



**టీ మీడియా ఆగస్టు 15,ఖమ్మంబ్యూరో**
:ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. శుక్రవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిందని, స్వాతంత్ర్యం తరువాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో అంతర్గత శత్రువులైన పేదరికం, అసమానతలు, అంటరానితనంపై పోరాటానికి నాంది పలికామని అన్నారు. జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ చేశామని అన్నారు. జిల్లాలో 3,37,898 మంది రైతుల ఖాతాలో 427 కోట్ల 38 లక్షల రూపాయలు రైతు భరోసా నిధులు జమ చేసామని డిప్యూటీ సీఎం అన్నారు. 155 కోట్లతో మోడల్ మిర్చి మార్కెట్ నిర్మిస్తున్నామని అన్నారు. 16 వేల 153 మంది లబ్దిదారులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, నిర్మాణాలు పూర్తి చేసి అర్హులైన పేదలకు పారదర్శకంగా అందజేస్తున్నామని అన్నారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందనీ, మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, నేటి వరకు జిల్లా వ్యాప్తంగా మహిళలు 4 కోట్ల 22 లక్షల 98 వేల 507 ఉచిత బస్సు ప్రయాణాలు చేయడం వల్ల 198 కోట్ల 34 లక్షల 49 వేల రూపాయలను ఆదా చేశారని అన్నారు. గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 2 లక్షల 48 వేల 995 కుటుంబాలకుఉచిత విద్యుత్ సరఫరా చేశామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం విద్యుత్ అంబులెన్స్ లను



డివిజన్లలోఅందుబాటులో ఉంచామని తెలిపారు. మధిర ప్రాంతంలో ఎర్రుపాలెం, మధిర మండలాల్లో నాగార్జున సాగర్ జోన్ 3 లోని 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశామని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా 3 లక్షల 28 వేల 853 ఎకరాలలో కొత్త ఆయకట్టుకు సాగునీటి వసతి కల్పించబడుతుందని అన్నారు.అనంతరం ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమర వీరుల కుటుంబ సభ్యులను డిప్యూటీ సీఎం సన్మానించారు. దేశ భక్తి గేయాలపై విద్యార్థిని, విద్యార్థులు చేసిన ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

మిగతా 3లో

## కుటుంబంలో ఇద్దరికి ప్రశంసా పత్రాలు

**టీ.మీడియా,ఆగస్టు15,చింతూరు:**



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్లో చింతూరు ఐటీడీఏ పరిధిలో 79 వ స్వతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులకు చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో ఒకే కుటుంబానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు గుంపెనపల్లి.అచ్చమ్మ, చింతూరు డిప్యూటీ ఎంపీడీవో గుంపెనపల్లి.మోహన్ ప్రాజెక్టు అధికారి చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. వీరు ఇరువురు అక్క తమ్ముళు ఒకే కుటుంబం నుండి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఒకే కుటుంబంలో ఇద్దరికీ ప్రశంస పత్రం రావడం పట్ల స్థానిక పెద్దలు,రాజకీయ నాయకులు, తోటి ఉద్యోగులు, స్నేహితులు అభినందనలు తెలియజేశారు

## ప్రశంస పత్రం అందుకున్న ఎస్సై రమేష్..

**టీ.మీడియా,**
**ఆగస్టు15,చింతూరు:**



స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ప్రాంగణంలో ప్రాజెక్టు ఆఫీసర్ అపూర్వ భరత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ సేవలందించినందుకు ప్రశంసా పత్రాలను ఉద్యోగులకు ప్రధానం చేశారు. ఇందులో భాగంగా చింతూరు ఎస్ఐ పి రమేష్ కు ఉత్తమ ఎస్ఐగా ఎంపిక చేసి ప్రశంస పత్రాన్ని ప్రధానం చేశారు. ఉత్తమ ఎస్ఐగా ప్రశంసా పత్రం అందుకున్న ఎస్సై రమేష్ ను ఎడిషనల్ ఎస్పి పంకజ్ కుమార్ మీనా, తోటి ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఎస్ఐ ను అభినందనలు తెలిపారు.



## నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- పాలేరు రిజర్వాయర్ ను పరిశీలిన

**టీ మీడియా ఆగస్టు 15,ఖమ్మం:**
పాలేరు రిజర్వాయర్ లో నీటి నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.అదనపు కలెక్టర్ పాలేరు రిజర్వాయర్ ను శుక్రవారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాలేరు రిజర్వాయర్ లో ఉన్న నీటి నిల్వ, ఇన్ ఫ్లో ఎంత, ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం ఎంత, వంటి వివరాలను నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఆరా తీశారు.ప్రాజెక్టులో నీటి నిల్వ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎగువ నుంచి వస్తున్న వరద ఆధారంగా ఎప్పటికప్పుడు దిగువకు నీరు విడుదల చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ , పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్.ఈ. ఎం. వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## అమర జవాన్ కుటుంబానికి ఎంపీ పరామర్శ

- కుటుంబానికి భరోసా

**టీ మీడియా,ఆగస్టు15, సింగరేణి (కారేపల్లి) :**
జమ్ముకశ్మీర్ ఎల్ఓసీ ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో మృతిచెందిన ఆర్మీ జవాన్ బానోత్ అనిల్‌కుమార్ కుటుంబాన్ని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ తో కలిసి శుక్రవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. 8 నెలల బాలుడితో ఉన్న జవాన్ భార్య రేణుకాను చూచి చలించిపోయారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా రావల్సిన అన్ని బెనిపిట్స్ త్వరిత గతిన అందేలా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. జవాన్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకోని రాష్ట్ర ప్రభుత్వ పరంగా కుటుంబంలో ఉద్యోగం, 5 ఎకరాల వ్యవసాయ భూమి, ఇల్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎంపీ, ఎమ్మెల్యే జవాన్ కుటుంబానికి భరోసా ఇచ్చారు. దేశం కోసం 13 ఏండ్ల కష్టతరమైన ఎల్‌వోసీలో పనిచేసిన బానోత్ అనిల్ కుమార్ త్యాగం మరవలేనిదన్నారు.

**ఉద్యమకారునికి నివాళ్లు అర్పించిన ఎంపీ,ఎమ్మెల్యే**

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జడల వెంకటేశ్వర్లు మృతదేహాన్ని ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ లు సందర్శించి నివాళ్లు ఆర్పించారు. తెలంగాణ ఉద్యమంలో జడల పాత్రను వారు శ్లాఘించారు.

**కారేపల్లి రైల్వే స్టేషన్‌ను సందర్శించిన ఎంపీ**



కారేపల్లి రైల్వేస్టేషన్ సమస్యలపై సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్‌రెడ్డి ఎంపీకి వినతిపత్రం అందజేశారు. డోర్నకల్ జంక్షన్ నుండి కారేపల్లి జంక్షన్ మీదిగా భద్రాచలం రోడ్ వరకు కరోనా కంటే ముందు 8 రైళ్లు నడిచేవని కరోనా తర్వాత కొన్ని రైళ్లు మాత్రమే పునరుద్దరణ చేశారని సురేందర్‌రెడ్డి తెలిపారు. ఏజన్సీ ప్రాంతంలోని రైల్వే స్టేషన్లలో అన్ని రైళ్లు హాల్ట్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఎంపీ, ఎమ్మెల్యే కారేపల్లి రైల్వే స్టేషన్‌ను సందర్శించి స్టేషన్‌లో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కారేపల్లిలోని కాంగ్రెస్ వాణిజ్యవిభాగం జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్‌మనియార్, సూర్యతండాలో మాజీ ఎంపీపీ బానోత్ పద్మావతి గృహాలను సందర్శించి తేనీటి విందు స్వీకరించారు. ఎంపీ, ఎమ్మెల్యే వెంట మార్క్‌ఫెడ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బొర్ర రాజశేఖర్, సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాప్(టోనీ), బానోత్ రాంమ్మూర్తి, గుగులోత్ భీముడు, గుగులోత్ శ్రీను, అడ్డగోడ ఐలయ్య, బానోత్ హిరాలాల్, మల్లెల నాగేశ్వరరావు, మహమ్మద్ యాకూబ్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిఓ రవీంద్ర ప్రసాద్‌కు బెస్ట్ ఎంప్లాయీ అవార్డు

**టీ మీడియా,ఆగస్టు15,ఖమ్మం:**ఖమ్మం జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఉద్యోగిగా ఎంపికైె సింగరేణి మండల పంచాయతీ అధికారి రవీంద్ర ప్రసాద్ ప్రతిభకు గౌరవం దక్కింది. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన సత్కార కార్యక్రమంలో రవీంద్ర ప్రసాద్‌కి బెస్ట్ ఎంప్లాయీ అవార్డు అందజేశారు. రవీంద్ర ప్రసాద్ తన పదవిలో చేరినప్పటి నుండి తన జిల్లాలో పనిచేసిన మండల అభివృద్ధి కార్యక్రమాల్లో కొత్తదనాన్ని తీసుకురావడమే కాకుండా, ప్రభుత్వ పథకాల అమలులో వేగం పెంచి, పారదర్శకతను కాపాడడంలో ప్రత్యేక శ్రద్ధ చూపారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం, మిషన్ భగీరథ, పల్లె ప్రగతి, హరిత హారం వంటి పథకాల అమలులో ఆయన కృషి ప్రశంసనీయమైంది. ప్రజల సమస్యలను నేరుగా విని, తక్షణ పరిష్కారం చూపే విధానంతో ఆయన ప్రజాభిమానాన్ని సంపాదించారు. అధికారులతో సమన్వయం, సిబ్బందితో సఖ్యత, పథకాల పర్యవేక్షణలో నిబద్ధత కారణంగా సింగరేణి మండలానికి రాష్ట్ర , జిల్లా స్థాయి గుర్తింపులు రావడంలో కీలక పాత్ర పోషించారు. అవార్డు అందుకున్న అనంతరం రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఇది వ్యక్తిగత గౌరవం కాదని, సింగరేణి మండల మొత్తం పరిపాలన యంత్రాంగం కృషికి ప్రతిఫలమని భావిస్తున్నాను. ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు ఈ గుర్తింపు ప్రేరణగా నిలుస్తుంది అన్నారు.





## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**టి మీడియా, ఆగస్టు 15, పినపాక ప్రతినిధి:**
స్వతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మణిధర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, పోలీస్ స్టేషన్ లో సీఐ అశోక్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో డి ఆర్ ఓ ధనలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శేషుబాబు, అశ్వాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సీఈఓ వెంకటేశ్వర్లు, నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సీఈఓ వెంకటేష్, మండలంలోని 24 గ్రామపంచాయతీ కార్యాలయాలలో కార్యదర్శులు, అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్రోద్యమం లో ప్రాణ త్యాగం చేసిన అమరులను స్మరించుకున్నారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



## అశ్రు నయనాల మధ్య పుచ్చకాయల గురువమ్మ అంత్యక్రియలు

**టీ మీడియా, ఆగస్టు 15, కామేపల్లి:**
మండల పరిధిలోని తాళ్ల గూడెం గ్రామ నివాసి,సిపిఐ సీనియర్ నాయకురాలు, కామేపల్లి మండల సిపిఐ కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, సతీమణి పుచ్చకాయల గురువమ్మ 63, అంత్యక్రియలు శుక్రవారం తాళ్ల గూడెం గ్రామంలో నిర్వహించారు. గురువమ్మ భౌతిక కాయం పై వివిధ రాజకీయ పక్షాల నాయకులు, పూలమాలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని, వ్యక్తం చేశారు. గురవమ్మను కడసారిగా చూసేందుకు ప్రజలు తండోప, తండోపాలుగా వచ్చి చూసి కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో తాళ్ల గూడెం గ్రామం జనసంద్రంలా మారింది. గురువమ్మ అంత్యక్రియల్లో సిపిఐ, జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా, మండల నాయకులు ఏపూరి లతా దేవి, పుచ్చకాయల వెంకటకృష్ణ, ఖమ్మం డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి, కొండాయిగూడెం పిఎసిఎస్ చైర్మన్లు పుచ్చకాయల వీరభద్రం, ధనియాకుల హనుమంతరావు, జిల్లా, మండల పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సిపిఐ శ్రేణులు, వివిధ వర్గాల ప్రజలుపాల్గొన్నారు.

## ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ గా జాన్ పాషా

**టీ మీడియా ఆగస్టు 15 ముదిగొండ**
:స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ప్రభుత్వ శాఖల అధికారులకు విధి నిర్వహణలో వారు చూపిన ప్రతిభ ఆధారంగా ఖమ్మం జిలా ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ అవార్డులకు ఎంపికయ్యారు ఖమ్మంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో శుక్రవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముదిగొండ మండలంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న జాన్ పాషా కి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి,శ్రీజ చేతుల మీదుగా ఖమ్మం జిల్లా ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ గా అవార్డు అందుకున్న షేక్ జాన్ పాషా ఈ సందర్భంగా పలువురు జాన్ పాషా ని అభినందించారు.



## వ్యవసాయ అధికారిణి కి ఉత్తమ అవార్డు

**టీ మీడియా ఆగస్టు 15 కామేపల్లి:**
కామేపల్లి మండల వ్యవసాయ అధికారిణి బి.తారా దేవి 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఖమ్మంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. కామేపల్లి మండల రైతులకు అందుబాటులో ఉంటూ వ్యవసాయ శాఖ సేవలను విశిష్టంగా అందించినందుకు గాను ఈ పురస్కారం లభించింది. ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.





## కోర్టులో మువ్వెనల జెండా రెపరెప

**టీ మీడియా ఆగస్టు 15,కొత్తగూడెం లీగల్:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎస్ సరిత కె.కిరణ్ కుమార్, కే. కవిత, కే సాయి శ్రీ , స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఉపాధ్యక్షుడు జనపరెడ్డి గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి బాగ%శీ% మాధవరావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ ఉప్పు అరుణ్, చిన్నికృష్ణ, కాసాని రమేష్, మాలోత్ ప్రసాద్ ,మహిళా రిప్రజెంటేటివ్ ఆడపాల పార్వతి సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి ,స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి, ఏపీపీవోలు నాగలక్ష్మి, ఎన్ . లావణ్య, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె. కిరణ్ ,న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. చెస్సు ,క్రికెట్, షటిల్ ,కుర్చీలాట ,త్రాడు లాగుడు న్యాయమూర్తులచే బహుమతి ప్రధానం , ఫోటో సెషన్ నిర్వహించారు.

## స్వాతంత్ర వేడుకల్లో కొబ్బరికాయ చిచ్చు

- కాంగ్రెస్ నాయకుల మధ్య ఆధిపత్య పోరు

**టీ మీడియా,ఆగస్టు15, సింగరేణి (కారేపల్లి):**ఖమ్మం జిల్లా, సింగరేణి గ్రామపంచాయతీ కార్యాలయంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు రాజకీయ వేడి తాకిడికి గురయ్యాయి. జెండా ఆవిష్కరణలో భాగంగా సాంప్రదాయంగా జరిగే 'కొబ్బరికాయ కొట్టే కార్యక్రమం ఈసారి కాంగ్రెస్ వర్గాల్లో విభేదాలకు కేంద్రమైంది. కార్యక్రమానికి హాజరైన ఇద్దరు స్థానిక కాంగ్రెస్ నాయకులు ముందుగా కొబ్బరికాయ కొట్టే విషయంలో ఒకరిపై ఒకరు మాటలతో విరుచుకుపడ్డారు. మొదట చిన్నపాటి వాగ్వాదంలా మారి , పటాకులు పేలకముందే ఉద్రిక్తత రేపింది. గ్రామస్థులు, వేడుక నిర్వాహకులు, పెద్దలు జోక్యం చేసుకొని చివరికి వివాదం చల్లారినా, ఈ సంఘటన స్థానిక కాంగ్రెస్ వర్గాల్లో నెలకొన్న అంతర్గత పోరును బహిర్గతం చేసింది. వేడుకలు శాంతియుతంగా ముగిసినా, గ్రామంలో ఇప్పుడు స్వాతంత్ర దినోత్సవం కంటే 'కొబ్బరికాయ' ఘట్టమే ఎక్కువగా చర్చనీయాంశంగా మారింది.



## ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరికీ గాయాలు

**టీ మీడియా ఆగస్టు 15,కల్లూరు**
:మున్సిపాలిటీ, ఖాన్ ఖాన్ పేట, ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా, ద్విచక్ర వాహనం ఒక వృద్ధుణ్ణి ఢీకొనడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి. ఖాన్ ఖాన్ పేట నుండి కల్లూరు వైపు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. ఈ సమయంలో మినీ స్టేడియం నుంచి అటుగా నడుచుకుంటూ వెళ్తున్న మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పిఏ నాగరాజు, సంఘటనను గమనించి 108 కి ఫోన్ చేసి, బాధితులను ఆసుపత్రికి తరలించారు. వాహనం నడిపిన వ్యక్తికి, అలాగే వృద్ధునికి స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం.





## మమత మెడికల్ కాలేజీలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, ఆగస్టు 15 , ఖమ్మం**
:మమత మెడికల్ కాలేజీ లో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, సీపీఐ పార్టీ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరావు ముఖ్య అతిథిగా పాల్గొని, జాతీయ జెండా ను ఎగరావేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజలకు, మమత మెడికల్ కాలేజీ విద్యార్థులకు, స్టాఫ్ కు, ఇతర సిబ్బంది కి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మమత మెడికల్ కాలేజీ, మమత సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ ద్వారా ఎన్నో సేవలు ప్రజలకు అందించారాని, ఎంతో మందిని వైద్యులుగా తీర్చిదిద్దరిని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుంది అని ఇంకా మున్ముందు ప్రజలకు సేవా చేస్తుందని కొనియాడారు. టీవి బాబు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పువ్వాడ జయశ్రీ, డా. వెంకటేశ్వరరావు (డెంటల్ డీన్), మెడికల్ కాలేజీ డీన్ అనురాధ, మమతా జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ రామస్వామి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ వైష్ణవి, నర్సింగ్ సూపరింటెండెంట్ లక్ష్మి , మరియు డాక్టర్స్, స్టాఫ్, స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## త్యాగలవల్లే స్వతంత్రంగా బతుకుతున్నాం -మార్కెట్ చైర్మన్

**టీ మీడియా ఆగస్టు 15,ఖమ్మం** :వ్యవసాయ కూరగాయల మార్కెట్లో రిటైల్ వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు, వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ లు పాల్గొన్నారు. నూతన రిటైల్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు కర్నాటి సాయి ఆధ్వర్యంలో ముందుగా చైర్మన్ వైస్ చైర్మన్ లకు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి వ్యాపారులకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 200 సంవత్సరాలు బ్రిటిష్ పాలన నుండి భారతదేశాన్ని స్వతంత్ర దేశంగా తీర్చిదిద్దిన మహనీయులను గుర్తు చేసుకున్నారు. వారి త్యాగాల వల్లే ఈరోజు భారతదేశం ప్రపంచ పటంలో వెలుగొందుతుందన్నారు. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, పండిట్ జవహర్లాల్ నెహ్రూ లు దేశం కోసం ప్రాణాలు అర్పించారన్నారు. గాంధీయ మార్గంలో అహింసను విడనాడుతూ స్వతంత్ర భారతదేశంలో కుల మతాల కతీతంగా ఈ వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ కమిషన్ వ్యాపారుల సంఘం అధ్యక్షులు తోట రామారావు, కార్పొరేటర్ రాపర్తి శరత్, నాలం నాగేశ్వరరావు, మునగాల వెంకన్న, నాలం రవి, జంగిలి లింగయ్య, బోయినపల్లి కొండలు, బండ్ల వెంకటేష్, సిహెచ్ గోపమ్మ,, తేనె సీత తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి

1. తే.గీ.

చిన్ని కృష్ణుని అల్లరి చిన్ననాట
హద్దులేకుండె రేపల్లె నందరింట
చిన్ని కన్నయ్య లేకుంటె చిన్నబోవు
వెన్న దొంగను పట్టిరి వెదకి వెదకి

2 .తే.గీ.

ఉట్టిమీదున్న కుండలో ఉన్న వెన్న
బాలురకు బెట్టి తా దినె పాలు
పెరుగు చెలుల చెక్కిళ్ళ పూసెను
చేరబిలిచి ఆరడీ చేసె
కోడలునత్తగారు ...... **కోట.**



## ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**-జాతీయ జెండా ఎగురవేసిన గ్రంథాలయ చైర్మన్**

**టీ మీడియా ఆగస్టు 15,భద్రాద్రి కొత్తగూడెం :**భారత 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక జిల్లా గ్రంథాలయావరణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఎగురవేశారు. అనంతరం జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారం కోసం భారతదేశంలోకి అడుగుపెట్టిన ఆంగ్లేయులు ఈ దేశ ప్రజలను బానిసలుగా చేసి ఇక్కడి సంపదను కొల్లగొట్టారని అన్నారు. భారతదేశ బానిస సంఖ్యలను విడిపించేందుకు సాగిన సుదీర్ఘ పోరాటంలో ఎందరో అసువులు బాసారని చెప్పారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం భారతీయులుగా స్వేచ్ఛ వాయువులు పీల్చగలుగుతున్నామని చెప్పారు. ఎన్నో అసమాన త్యాగాలతో సాధించుకున్న దేశాన్ని ప్రపంచ పటంలో ముందు వరుసలో నిలిపేందుకు యువత నడుం బిగించాలని, మహనీయుల పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని మేధో శక్తిని పెంచుకొని దేశ మహోన్నత భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జ్ ఎం నవీన్ కుమార్, గ్రంథ పాఠకురాలు జి.మణిమృదుల ఆఫీసు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటాలు

**-సిఐటియు మహాసభలో జిల్లా అధ్యక్షులు విష్ణు**

**టీ మీడియా ఆగస్టు 15 కామేపల్లి**

:కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు విష్ణు పిలుపునిచ్చారు. శుక్రవారం సీఐటీయూ మండల 9 వ మహాసభ కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో దుగ్గి పాపారాణి సుగుణమ్మ ల అధ్యక్షతన జరిగింది. సిఐటియు జిల్లా అధ్యక్షులు విష్ణు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలని కోరారు. కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరి విధానాలను వ్యతిరేకిస్తూ రాబోవు రోజులలో కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ ఆశా వర్కర్స్ జిల్లా కార్యదర్శి మంగ సిఐటియు జిల్లా నాయకులు నరేందర్ మండల నాయకులు బాదావత్ శ్రీను, ఉపేందర్, నాగేశ్వరరావు, అంబటి శ్రీనివాస్ రెడ్డి, సకినాల శ్రీనివాస్, వీరభద్రం, నాగేశ్వరరావు, స్వరూప ,పద్మావతి ,జ్యోతి, అహల్య, జయమ్మ, బుజ్జి, నీలా, పుష్ప, దేవి తదితరులు పాల్గొన్నారు.

## 53వ డివిజన్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**-జెండా ఆవిష్కరించిన ధనియాకుల వెంకటనారాయణ**

**టీమీడియా,-ఆగస్టు 15 , ఖమ్మం :**



ఖమ్మంలోని 53వ డివిజన్ ద్వారకానగర్ నందు 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఖమ్మం 2టౌన్ అధ్యక్షుడు ధనియాకుల వెంకటనారాయణ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన అనంతరం వెంకటనారాయణ మాట్లాడుతూ... నరేంద్ర మోడీ నాయకత్వంలో "వికసిత్ భారత్" నినాదంతో దేశంలో అభివృద్ధి మరియు సంక్షేమం జరుగుతున్నదని అన్నారు. మోడీ ప్రేరణతో రానున్న ఖమ్మం మున్సిపాలిటీ ఎన్నికల్లో 2టౌన్ లో పెద్ద మొత్తంలో కార్పొరేటర్లు గెలపుదిశగా కష్టపడి పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 53వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ధనియాకుల శ్రీలత, గెంటాల విద్యాసాగర్, దుద్దుకూరు వెంకటేశ్వర్లు, నున్న రవి, మంద సరస్వతి, సుబ్బారావు, దాసరి వీరభద్రం దాసరి మధు, పాశం శ్రీనివాస్ రెడ్డి, జిల్లెల్ల నాగరాజు, రుద్ర గాని మాధవ్, కృష్ణ చారి, మేకల నాగేందర్, నల్లపాటి వీరయ్య చౌదరి, లింగరాజు, బెల్లం రాధాకృష్ణ, శ్రీజర్లు వెంకటేశ్వర్లు, వీరభద్ర ప్రసాద్, మహేందర్ సింగ్, యుగంధర్ పాల్గొన్నారు.

## స్వాతంత్ర్యం మన బాధ్యత : డా. గుండాల ధాత్రి

**● యన్.బి.ఐ.టి. లోగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



**టీ మీడియా ఆగస్టు 15,ఖమ్మంబ్యూరో** :స్వాతంత్ర్యం హక్కు కంటే బాధ్యతను గుర్తు చేస్తుందని యస్.బి.ఐ.టి. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. శుక్రవారం కళాశాల ఆవరణలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులను, అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవించే స్వాతంత్ర్యం అని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం అనుభవించటం అంటే మరింత బాధ్యతగా మెలగాలని, ప్రతి విద్యార్థి, అధ్యాపకుడు తమ పనులలో నిజాయితీ, నిబద్ధత కలిగియుండటం ద్వారా దేవాభివృద్ధికి తోడ్పడతారని తెలిపారు.కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య మాట్లాడుతూ సాధించిన స్వాతంత్ర్యం భవష్యత్ తరాలు ఫలప్రదం చేసుకోవాలని సూచించారు. ఈతరం విద్యార్థుల కృషే వికసితభారతదేశానికి మార్గదర్శకం చూపుతుందని అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపాల్ డా? జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం పోరాడే స్థాయి నుండి ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదిగామని, ఈ క్రమంలో ఎంతో నేర్చుకొని ప్రపంచంలో బలమైన శక్తిగా తయారయామని, భవిష్యత్తు మనదేనని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, హెచ్.ఒ. డి.లు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం

జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ముఖ్య అతిథి డిప్యూటీ సి.ఎం., జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ ప్రసాదరావు, డి.ఆర్.ఓ. ఏ. పద్మ శ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రెపరెపలాడిన మువ్వన్నెల పతాకం

**● ఘనంగాస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**టీ మీడియా ,ఆగస్టు 15, కామేపల్లి:**

మండలవ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకుని కామేపల్లి మండలంలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సిహెచ్ సుధాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదే విధంగా పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయికుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రవీందర్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో తారా దేవి, అజంతా మహిళా సమాఖ్యలో ఏపీఎం వెంకట రామారావు, మండలంలోని 34 గ్రామ పంచాయితీలలో స్పెషల్ ఆఫీసర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో చైర్మెన్లు పుచ్చకాయల వీరభద్రం , హనుమంతరావు, జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు. భారీ వర్షాలు నేపథ్యంలో స్వాతంత్ర వేడుకలను నిరాడంబరంగా జరుపుకుంటున్నామని చెప్పారు.

## విద్యార్థులకు అటెండర్ చేయూత

**టి మీడియా, ఆగస్టు 15,పినపాక ప్రతినిధి:**అశ్వాపురం మండల పరిధిలోని నెల్లిపాక బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న దూర ప్రాంత విద్యార్థుల రవాణా ఖర్చులు కోసం ప్రతీ నెల తన జీతం నుండి ఆరు వేల రూపాయలు వితరణగా



అందిస్తానని ఆ పాఠశాలలో అటెండర్ గా పనిచేస్తున్న జ్యోతి కిరణ్ శుక్రవారం జరిగిన79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా హామీ ఇచ్చారు. పాఠశాలలో విద్యార్థులు అతి తక్కువగా ఉండడంతో, ఇరవెండి, రామచంద్రాపురం గ్రామాల నుండిహాజరయ్యే విద్యార్థుల ఆటో ఖర్చులు గ్రామ పెద్దలు, ఎస్ఎంసి సభ్యులు భరించేవాళ్లు. ఈ సంవత్సరం దాతలు ఎవరూ ముందుకు రాకపోవడంతో విద్యార్థులు పాఠశాల మానేసే పరిస్థితి ఏర్పడటంతో, అటెండర్ విద్యార్థుల భవిష్యత్తును అలోచించి తనవంతు సహాయంగా నెలకు ఆరు వేల రూపాయలు విద్యార్థుల రవాణా ఖర్చుకు ఇస్తానని తెలపడంతో స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన గ్రామస్థులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అటెండర్ జ్యోతి కిరణ్ ప్రకటన స్ఫూర్తిగా తీసుకొని అదే పాఠశాలలో బోధన చేసే హిందీ ఉపాధ్యాయులు రాంబాబు విద్యార్థుల రవాణా ఖర్చుకు పదివేల రూపాయలు అందిస్తానని హామీ ఇచ్చారు . మరొక దాత నెల్లిపాక పంచాయితీ మాజీ ఉప సర్పంచ్ అక్కిన అచ్యుతరామారావు విద్యార్థుల రవాణా ఖర్చుకోసం పదివేల రూపాయలు అందించడం జరిగింది. విద్యార్థుల భవిష్యత్ కోసం మరికొందరు దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంగా విద్యార్థుల రవాణా ఖర్చుకోసం ప్రతినెల ఆరు వేల రూపాయలు అందిస్తానని తెలిపిన అటెండర్ జ్యోతి కిరణ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్కా శంకర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## కారేపల్లిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**● రైతు సంక్షేమానికి కట్టుబడిన కాంగ్రెస్**

**టీ మీడియా,ఆగస్టు15, సింగరేణి (కారేపల్లి) :**

కారేపల్లిలో సోసైటీ కార్యాలయంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు, పాలకవర్గం పాలాభిషేకం నిర్వహించారు. రైతుబంధు, వరి బోనస్ అందిస్తూ రైతుకు కొంత అండగా నిలుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి చిరకాలం సీఎం గా ఉండాలని ఆకాంక్షిస్తూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడిందన్నారు. రైతుకు ఇబ్బంది కలుగకుండా అనేక పధకాలు తీసుకవస్తుందన్నారు. కారేపల్లి సోసైటీ ఆధ్వర్యంలో రైతులకు యూరియా అందుబాటులో ఉంచటానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. గాంధీనగర్‌లో ప్రత్యేక సెల్ పాయింట్ త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. సోసైటీ పాలకవర్గం పదవీ కాలంను మరో 6 నెలలు పొండిగించి సీఎం రేవంత్‌రెడ్డి రైతు సేవకు అవకాశం కల్పించారన్నారు. దీనికి పాలకవర్గం కృతజ్ఞతలు తెల్పుతుందన్నారు. ఈకార్యక్రమంలో సోసైటీ డ్కెరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హిరాలాల్, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సురేందర్‌మనియార్, మేదరి వీరప్రతాఫ్(టోనీ), మల్లెల నాగేశ్వరరావు, అంగోత్ మత్రు, తాజుద్దీన్, తొగర శ్రీను, నూనావత్ సాయికిరణ్, ఆదెర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

**-ఎంపీడీవో ఉపేంద్రయ్య**

**టీ మీడియా ,ఆగస్టు 15, కొణిజర్ల**

:మండల పరిధిలో ని వివిధ గ్రామాల్లో విద్యార్థులు విష జ్వరాలు వజ్రమించడంతో ఇంచార్జీ ఎంపీడీవో ఉపేంద్రయ్య గ్రామాల్లో పర్యటించి. పారిశుధ్య పనులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా తనికెళ్ల గ్రామంలో కురుమ బజార్ బ్లీచింగ్ చల్లించి శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో ఉపేంద్రయ్య మాట్లాడుతు ప్రజలంతా పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని . మురికి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని.ఎవరికి వారు వ్యక్తిగత శుభ్రత పాటించాలని కోరారు. తనికెళ్ళ గ్రామంలో పెద్దగోపతి ప్రాథమిక వైద్య శాల వైద్యులు రాధాకృష్ణ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. గ్రామస్తులు ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్య ఉన్న ఆశ వర్కర్స్ ఎప్పుడు గ్రామాల్లో నిరంతరం అందుబాటులో ఉండి, సమాచారం అందించాలని కోరారు. జ్వరం లక్షణాలు కనిపించినా వెంటనే వైద్య సూచనలు పాటించి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రవి, హెల్త్ అసిస్టెంట్లు ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

